క్లుప్తంగా

టెన్త్ జిల్లా టాపర్ గాయత్రికి సత్కారం



టెన్త్ జిల్లా టాపర్ గాయత్రిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: పదో తరగతి పరీక్షల్లో ఏలూరు జిల్లా టాపర్‌గా నిలిచిన వట్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పసుపులేటి గాయత్రిని శుక్రవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సత్కరించారు. గాయత్రి 590 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ చూపిందని ఎమ్మెల్యే అభినందించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు చక్కటి అవకాశం కలి ్పస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి సౌకర్యాలు కలి ్పస్తూ విద్యాప్రమాణాలు, ఉన్నత స్థాయికి తీసుకువెళ్తున్నారన్నారు. గాయత్రి కోరుకున్నట్లు ఇంజనీరింగ్ ఉన్నత విద్యాభ్యాసానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మేస్త్రీ పనిచేస్తున్న గాయత్రి తండ్రి రమేష్, తల్లి జ్యోతి కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చడమే కాకుండా కూతురు అభ్యున్నతికి, అభివృద్ధికి వెన్నముకలా నిలిచిన తల్లి దండ్రులు, వట్లూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రత్యేకంగా అభినందించారు.

ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడాలి

పెదవేగి : పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని అటవీశాఖ ఏలూరు డిప్యూటీ రేంజ్ అధికారి కేవీ రామలింగాచార్యులు అన్నారు. పర్యావరణ కొరకు జీవనశైలిలో భాగంగా శుక్రవారం ఏలూరు ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఏలూరు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, సిబ్బంది పెదవేగి మండలం కొండలరావుపాలెం, విజయరాయి, రాయన్నపాలెం, రాట్నాలకుంటలో విస్తృతంగా పర్యటించి ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన శైలిని అలవర్చుకోవాలని అవగాహన కల్పించారు. పర్యావరణ కోసం జీవనశైలిపై పలువురితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ఏలూరు డిప్యూటీ రేంజ్ అధికారి కేవీ రామలింగాచార్యులు, బీట్ అధికారులు ఎస్‌కే మహబూబ్, బీ రాజు, ఇతతర అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలకు గుర్తింపు

ఉంగుటూరు: ప్రభుత్వానికి వలంటీర్ల సేవ ఎంతో అవసరమని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి వలంటీర్లు ఎంతగానో సహకరించాల్సి ఉందన్నారు. వలంటీర్లకు వందన కార్యక్రమంపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమ ప్రసారాన్ని ఎంపీపీ టీవీలో శుక్రవారం ఉంగుటూరు పంచాయతీ కమ్యూనిటీ హాలు వద్ద వీక్షించారు. ఈ సందర్భంగా వలంటీర్లనుద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ వలంటీర్లు సేవలను గుర్తించి ప్రభుత్వం పురస్కారాలు అందజేస్తున్న విషయాన్ని గ్రహించాలని కోరారు. పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు మంద జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గిరిధర్, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

గణపవరం: మారుతున్న కాలాన్నిబట్టి విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని, ప్రాథమిక స్థాయిలోనే కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలని పలువురు అన్నారు. శుక్రవారం కాశిపాడు-1 పాఠశాలలో బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి కంప్యూటర్ శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తిచేసుకున్న 60 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు. శిక్షణ తరగతుల కోఆర్డినేటర్‌గా దుర్గాప్రసాద్ వ్యవహరించారు. ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, హెచ్‌ఎంలు టీఎస్‌వీ రంగనాయకులు, మంజుల, ఉపాధ్యాయులు చల్లా కృష్ణ. బి.పార్వతి, జి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వ్యక్తిని కాపాడిన పోలీసులు

ఉంగుటూరు: చేబ్రోలులో తన భార్యతో గొడవ పడిన కాశీ అనే వ్యక్తి మనస్థాపానికి గురై చనిపోతానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న సచివాలయ వలంటీరు మహిళా పోలీసుకు తెలియజేసి జిల్లా పోలీసు కంట్రోలు రూముకు, 112 నంబరు ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై చేబ్రోలు పోలీసులు స్పందించి ఆయనను కాపాడారు. కాల్ ద్వారా జిల్లా పోలీసు కంట్రోలు రూముకు సమాచారం రావడంతో కేవలం 10 నిమిషాల వ్యవధిలో చేబ్రోలు ఎస్సై స్వామి, మహిళాపోలీసు కలిసి చేబ్రోలులో కాశీ అనే వ్యక్తిని శుక్రవారం కాపాడారు. కాశీ కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

పెదపాడు: అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు నిర్వహణ సక్రమంగా ఉండాలని అంగన్‌వాడీ వర్కర్‌ను తహసీల్దార్ జీ విజయ్‌కుమార్ రాజు ఆదేశించారు. మండలంలోని అప్పనవీడులో అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ శుక్రవారం పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులు, స్టాక్‌ను గుడ్లు, ఇతర సామగ్రిని పరిశీలించి వారికి సూచనలు సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో వీఆర్వో సాంబశివరావు, అంగన్ వాడీ కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

గణపవరం: అధికారం రాదన్న నిరాశ, నిస్పృహలతో చంద్రబాబు మతిచలించి ప్రభుత్వ పథకాలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని, వయస్సుకు తగ్గ హుందాతనం ఆయనలో పూర్తిగా లోపించిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు విమర్శించారు. పేదల ఇళ్ల స్థలాలపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఉంగుటూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం గణపవరం మండలం పిప్పరలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ అమరావతిలో పేదలకు ఇస్తున్న ఇళ్ల స్థలాలపై చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆయన పతనానికి తొలిమెట్టు అన్నారు. పేదలు ఎంతో పవిత్రంగా భావించే ఇంటి స్థలాన్ని శవాన్ని పూడ్చడానికి సరిపోతుందంటూ సరిపోల్చడం దారుణమన్నారు. తన పదవీకాలంలో ఒక్కపేదవారికైనా సెంటు స్థలం ఇచ్చిన చరిత్ర చంద్రబాబుకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. వైఎస్ఆర్ హయాంలో 20 లక్షల మందికి ఉచితంగా ఇళ్ల స్థలాలు, ఇళ్లు నిర్మించి ఇవ్వగా, వైఎస్ జగన్ హయాంలో ఇప్పటివరకూ 30 లక్షల మందికి స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇస్తున్న సంగతి చంద్రబాబు గుర్తించాలన్నారు. అమరావతిలో రికార్డు స్థాయిలో 50వేల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తుంటే చంద్రబాబుకు మతిభ్రమించి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ఈసారి ఆయనకు 23 సీట్లు కూడా దక్కవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



భీమడోలులో చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ, ప్రదర్శన చేస్తున్న వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ

భీమడోలు: చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర పార్టీ, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆదేశాల మేరకు శుక్రవారం మండల పార్టీ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు పేదలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ పురవీధుల్లో ర్యాలీ, ప్రదర్శన చేసారు. భీమడోలు పంచాయతీ కార్యాలయం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. జగనన్న కాలనీల్లో పేదలకు అందిస్తున్న సెంటు భూమిపై చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. చంద్రబాబు టిడ్కో ఇళ్లు కేవలం సెంటు స్థలం కన్నా తక్కువగా ఇచ్చాడని, వాటిపై ఆయన లబ్ధిదారులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలపై అక్కసు వెళ్లగక్కుతున్న చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే సరైన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. జగనన్న కాలనీల్లో పట్టణ ప్రాంతాల్లో సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర స్థలం అందించడంతో ఇప్పటికే లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకుని చిరకాల వాంఛను నెరవేర్చుకున్నారని అన్నారు. చంద్రబాబును, టీడీపీని ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరావు, ఎంపీటీసీలు ఆల్తి గోపి, గంటా శ్రీనివాసరావు, ఆజామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, జిల్లా వర్క్‌బోర్డు సభ్యుడు జహీర్, నాయకులు ఆల్తి శ్రీను, గుడివాడ రామాంజనేయులు, తంబటి నాగేంద్ర ప్రసాద్, సుతాపల్లి ప్రసాద్, రామిశెట్టి శ్రీనివాస్, కిలపర్తి భాస్కర్, అన్నేపు నాగరాజు, కిలపర్తి రుగ్మాంధరరావు, నల్ల శ్రీనివాసరావు, దాసరి దశకుమార్, పాల్గొన్నారు.

విద్యార్థులకు వరం.. వేసవి విజ్ఞాన తరగతులు

గణపవరం: వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులకు వరం లాంటివని, వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ విజ్ఞానం పెంచుకోవాలని గణపవరం సర్పంచ్ మూర అలంకారం, ఉప సర్పంచ్ దండు రాము అన్నారు. గణపవరం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులను వారు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విజ్ఞాన తరగతులపై అభిప్రాయాలను అడిగారు. రోజూ 50నుంచి 70మంది వరకూ విద్యార్థులు హాజరై వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని గ్రంథపాలకుడు తెలిపారు. శిక్షణ శిబిరానికి హాజరైన విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు అందించారు.

విజ్ఞాన జిజ్ఞాసను పెంచేపుస్తక పఠనం

భీమడోలు: గ్రంథాలయాల్లో పుస్తక పఠనం విజ్ఞాన జిజ్ఞాసను పెంచుతుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో శుక్రవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా చిన్నారులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించారు. భీమడోలులో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. రిసోర్స్‌పర్సన్ భవ్యశ్రీ, గ్రంథపాలకురాలు జి.నాగమణి పాల్గొన్నారు. పూళ్లలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు శుక్రవారం ఆకస్మిక సందర్శన చేసారు. గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్ వేసవి శిక్షణ వివరాలు ఆయనకు తెలిపారు.

నాలుగేళ్ల పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు



కోమట్లపాలెంలో లబ్ధిదారులకు పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: రాష్ట్రంలో నాలుగేళ్ల జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు కనిపిస్తున్నాయని, నవరత్నాల పథకాలు పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచిందని అందుకే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం కోమట్లపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకూ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలంతా అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పథకాలకు సంబంధించిన బ్రోచర్లు అందజేశారు. అర్హులందరికీ పథకాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, మండల పార్టీ కన్వీనర్ దండు రాము, సర్పంచ్ కందికట్ల నిర్మలకుమారి, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరవల్లి దానమ్మ, పార్టీ నాయకులు కాకర శ్యాం, ముత్యాల రాంబాబు, రొంగల శ్రీను, మహ్మద్‌జానీ, డేగల కొండయ్య, శ్రీనివాసరెడ్డి, పిప్పర సర్పంచ్ కాకరబేబి, అప్పనపేట ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా సంక్షేమ పాలన



జగన్నాథపురంలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ఆడగకుండానే జనం ఆకాంక్షలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి, వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందిస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పేర్కొన్నారు. పెదవేగి మండలం జగన్నాథపురంలో స్థానిక సర్పంచ్ మాత్రపు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి విలేకర్లతో మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా ప్రజలంతా సాదర స్వాగతం పలుకుతున్నారన్నారు. నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలపై ఆయన స్పందించి సంబంధిత అధికారులకు, వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, విజయరాయి సొసైటీ అధ్యక్షులు పాలడుగు సత్యనారాయణ(పెదబాబు), మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణ్ రావు, ఎంపీపీ తాతా రమ్యకుమార్, మేడికొండ కృష్ణారావు, ఎంపీటీ సీ రాచప్రోలు చంద్రరావు, స్థానిక నాయకులు పర్వతనేని రామచంద్రరావు, బలుసు శ్రీనివాసరావు, తాడేపల్లి విజయ్‌కుమార్, మనికొండ చంద్రరావు, భీమడోలు శౌరి, నేరెళ్ళ రాజ, పర్వతనేని బసవశంకరం, రాచప్రోలు రాజరామ్మోహనరావు, వన్నెకూటి విజయరాజు, రాచప్రోలు హరిబాబు, మండల కన్వీనర్ కేశన సతీష్, వన్నెకూటి అనిల్, వన్నెకూటి అశోక్, తాడేపల్లి అనిల్, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పిప్పరలో గడపగడపకు..

గణపవరం: గణపవరం మండలం పిప్పరలో ఈనెల 20వతేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము తెలిపారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఈకార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పార్టీ నాయకులంతా హాజరుకావాలని ఆయన కోరారు.

గ్రామీణ ప్రజల కోసమే ఫ్యామిలీ డాక్టర్



వరదరాజపురంలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సంతోష్

గణపవరం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి పులపర్తి సంతోష్ అన్నారు. శుక్రవారం గణపవరం మండలం వరదరాజపురం వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం, 104 వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. సాధారణ వ్యాధిగ్రస్తులు, కిశోర బాలికలు, అంగన్‌వాడీ పిల్లలు బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 14రకాల పరీక్షలుచేసి, 67 రకాల మందులు ఉచితంగా అందజేస్తామని చెప్పారు. గ్రామంలో ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులు దరిచేరవని ప్రజలకు అవగాహన కల్పించారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించారు. సర్పంచ్ కోడేటి నర్సింహమూర్తి, సీహెచ్‌వో జాలాదివిల్సన్, ఆరోగ్య సహాయకుడు యోహాన్ వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రీసర్వేపై గ్రామసభ

పెదపాడు: సమగ్ర రీ సర్వే వల్ల భూ సమస్యలు పరిష్కారమవుతాయని, రైతులకు ఎంతో ప్రయోజనకరమని పెదపాడు మండల స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు తెలిపారు. శుక్రవారం పెదపాడు మండలంలోని బూరాయిగూడెంలో గ్రామ సభ నిర్వహించారు. రైతులకు రీ సర్వేకు అవగాహన కల్పించారు. మండల సర్వేయర్ కోదండరామ్, గ్రామ సర్వేయర్లు ప్రదీప్, కోమలి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై దుష్ప్రచారం తగదు

దెందులూరు: ఉపాధి పనుల్లో దొంగ మస్తర్లు వేయడానికి నిరాకరించినందుకు మేట్లను దూషించి దౌర్జన్యం చేసి గాయపరిచిన కడగల మౌనిక, లక్ష్మి, వంజరపు ప్రశాంతి, అంట్ల రజనీకుమారి, వంజరపు సావిత్రి సీతంపేటలో వైఎస్సార్‌సీపీ నాయకులపై నిందలు వేయడం, ప్రభుత్వ పథకాలపై దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్ అన్నారు. శుక్రవారం సీతంపేటలో సర్పంచ్ పరసాకనకరాజు, శింగవరం- కొమిరేపల్లి వైఎస్సార్ సీపీ కన్వీనర్ గోదాసు పల్లంరాజు, అధ్యక్షుడు కోటిపల్లి సురేష్ విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్ కనకరాజు మాట్లాడుతూ ఉపాధి పథకం మేట్లపై జరిగిన దాడిలో దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదయ్యిందన్నారు. వంజరపు ప్రసాద్ వికలాంగుడు కాకపోయినా పెన్షన్ ఇవ్వాలని సచివాలయ సిబ్బందిపై ఒత్తిడి చేయడం వారిని దుర్భాషలాడటమే కాకుండా వైఎస్సార్‌సీపీ నాయకులను ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, కలెక్టర్‌కు తెలియజేస్తామని వారు అన్నారు.

'జగనన్నకు చెబుదాం' ఫిర్యాదులు పరిష్కరించాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ఏవీఆర్ గంగాధరరావు

భీమడోలు: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను సత్వరమే పరిష్కారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఆడిట్ అధికారి ఏవీఆర్ గంగాధరరావు అన్నారు. భీమడోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలస్థాయిలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రత్యేకాధికారి ఏవీఆర్ గంగాధరరావు సమీక్షించారు. గ్రామాల వారీగా నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను యుద్ధ ప్రాతిపదిక పరిష్కరించాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిలో మండలం జిల్లాస్థాయిలో ఐదో స్థానంలో ఉందని, ఇంకా ముందుకు తీసుకుని వెళ్లేందుకు సచివాలయ ఉద్యోగులు, హౌసింగ్ శాఖ అధికారులు తగు శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం భీమడోలులోని జగనన్న కానుక కిట్ల మండల స్థాయి స్టాక్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. ఏఈలు డి.సత్యనారాయణ, రామా రావు, సీహెచ్ సతీష్ పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' విజయవంతం కావాలి

దెందులూరు: జగనన్నకు చెబుదాం ప్రజలందరి మేలు కోరే ప్రత్యేక కార్యక్రమమని, దీనిని విజయవంతం చేయాలని దెందులూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం దెందులూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే సమస్యలకు తొలి ప్రాధాన్యత నిచ్చి అంకితభావంతో నిర్దిష్ట సమయంలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయం, ప్రణాళికతో విధులు నిర్వహించాలని, అలసత్వం వహిస్తే బాధ్యులు కాక తప్పదన్నారు. సమావేశంలో అన్ని శాఖల మండలాధికారులు పాల్గొన్నారు. అనంతరం గ్రామాలవారీగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులతో సత్ఫలితాలు

- సత్తాచాటిన గణపవరం బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు
- 'జగనన్న ఆణిముత్యాలు'కు ఆరుగురు ఎంపిక




మండల ప్రథమస్థానం పొందిన పి.సాల్మన్‌రాజుకు స్వీటు తినిపిస్తున్న ఉపాధ్యాయులు, ఉంగుటూరు నియోజకవర్గంలో ప్రథమస్థానం పొందిన వలుపు యక్షితయామిని (575)

గణపవరం: రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులతో సత్ఫలితాలు వస్తున్నాయి. ఇటీవల ప్రభు త్వం పదో తరగతి విద్యార్థులకు ప్రకటించిన ప్రతిభ అవార్డుల్లో గణపవరం బాలికోన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అత్యధిక మార్కులు సాధించిన వారిలో ఆరుగురిని ప్రతిభ అవార్డులకు ఎంపిక చేయగా వారిలో ముగ్గురు గణపవరం బాలికోన్నత పాఠశాలకు చెందినవారే కావడం విశేషం. అంతేకాకుండా ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థిని వలుపు యక్షిత యామిని 575 మార్కులు సాధించి నియోజకవర్గంలోనే ప్రథమస్థానంలో నిలవడం మరో విశేషం. ఈ ఏడాది పదోతరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సత్తాచాటారు. విద్యాశాఖలో ప్రభుత్వ సంస్కరణలు, విద్యాశాఖ చేపట్టిన ప్రత్యేక చర్యలు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో సర్కారు బడుల విద్యార్థులు విజయబావుటా ఎగురవేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు అనేకమంది 550 నుంచి 590 మార్కులు సాధించి ప్రైవేటు పాఠశాలలకు సవాల్ విసిరారు.

పేదలకు నాణ్యమైన విద్యే లక్ష్యంగా పథకాలు

పేదలకు నాణ్యమైన విద్యనందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలు, అమ్మ ఒడి, జేవీకే కిట్లు, మనబడి నాడు-నేడు తదితర పథకాలతో ప్రభుత్వం సర్కారు పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. దీనికితోడు జిల్లా విద్యాశాఖ చేపట్టిన ప్రత్యేక తరగతులు, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన, విద్యార్థులను ఏ,బీ,సీ,డీ గ్రేడులుగా వర్గీకరణ, విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోవడం, విద్యార్థులకు జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు అందించిన విజయకేతనంతోపాటు, పలురకాల స్టడీ మెటీరియల్స్ విద్యార్థులు మంచి ఫలితాలు తెచ్చుకోవడానికి దోహదపడ్డాయి. జిల్లా విద్యాశాఖ అమలుచేసిన 100 రోజుల ప్రణాళిక, 40 రోజుల ప్రణాళికలు మంచి ఫలితాల సాధనలో దోహదపడ్డాయి. పరీక్షలలో తీసుకు వచ్చిన సంస్కరణలు విద్యార్థులను కొంత గందరగోళానికి గురిచేసినా తెలివైన విద్యార్థులు మాత్రం మంచి ఫలితాలు, అత్యుత్తమ మార్కులు సాధించారు.

జగనన్న ఆణిముత్యాలు ఆరుగురు

జగనన్న ఆణిముత్యాలు పథకానికి ఉంగుటూరు నియోజవర్గంలో పరిధిలో ఆరుగురు విద్యార్థినులు ఎంపికయ్యారు. వీరిలో ముగ్గురు గణపవరం బాలికోన్నత విద్యార్థులున్నారు. గణపవరం బాలికోన్నత పాఠశాలకు చెందిన వలుపు యక్షిత యామిని పదో తరగతిలో 575 మార్కులు సాధించడంతోపాటు జగనన్న ఆణిముత్యాలుకు ఎంపికైంది. ఇదే పాఠశాలకు చెందిన సింగంశెట్టి షమిత (568), భలే మేఘన (566) ఎంపికయ్యారు. ఇంకా భీమడోలు జెడ్పీ హైస్కూలుకు చెందిన కొండే రితిక (568), గుండుగొలను జెడ్పీ హైస్కూలు విద్యార్థిని ఏలూరి యామినిసాయి (568), నిడమర్రు, జెడ్పీహైస్కూలు విద్యార్థిని పతివాడ సాల్మన్‌రాజు (566) ఎంపికయ్యారు.

అందరి సమష్టి కృషి ఫలితం



పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గినా మార్కులు సాధించడంలో విద్యార్థులు ప్రతిభ చూపారు. గణపవరం, నిడమర్రు మండలాల్లో అత్యధికంగా ప్రథమశ్రేణి, ద్వితీయ శ్రేణుల్లో విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గణపవరం, నిడమర్రు మండలాల్లో 12 మందికి 500 పైబడి మార్కులు సాధించారు. నియోజకవర్గంలో ప్రతిభ అవార్డులు పొందిన ఆరుగురిలో నలుగురు గణపవరం, నిడమర్రు మండలాలకు చెందిన వారు ఉండటం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనం.

– పుచ్చులశేషు, ఎంఈవో, గణపవరం, నిడమర్రు మండలాలు

అదనపు బోధనతో మంచి ఫలితాలు



పదో తరగతి పబ్లిక్ ఫలితాల్లో మా పాఠశాలకు చెందిన విద్యార్థిని యామిని నియోజకవర్గంలో ప్రథమస్థానంలో నిలవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఎంపికచేసిన ప్రతిభ అవార్డులకు ముగ్గురు ఎంపికవడం ఆనందంగా ఉంది. ఈ విజయం ఉపాధ్యాయుల అందరి కృషికి నిదర్శనం. రోజూ అదనపు తరగతుల నిర్వహణ, జిల్లా విద్యాశాఖ అమలుచేసిన 100 రోజులు, 40 రోజులు తదితర ప్రణాళికలు అమలు చేశాం. వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకుని ఉపాధ్యాయులు బాధ్యతగా చదివించి మంచి ఫలితాలను సాధించగలిగాం.

– అంబటి అనూరాధ, హెచ్‌ఎం, బాలికోన్నత పాఠశాల, గణపవరం

ఉపాధి కూలీకి గాయం

దెందులూరు: కొవ్వలిలో శుక్రవారం ఉపాధి హామీ పథకంలో నిర్దేశించిన పని చేస్తుండగా గ్రామానికి చెందిన కట్టా నీలిమ కాలు జారి కిందపడింది. దీంతో ఆమె కుడి చెయ్యి విరిగింది. గమనించిన తోటి కూలీలు, గ్రామస్తులు కట్టా నీలిమను వైద్యశాలకు తరలించారు.